# గుత్తావారిపాలెంలో వైద్య శిబిరం



ఈసీజీ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గుత్తావారిపాలెం (భట్టిప్రోలు), న్యూస్‌లైన్: పరివర్తనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీజీసీటీ సహకారంతో భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీపరిధిలోని గుత్తావారిపాలెంలో ఆదివారం గ్లోకేర్ టెలిమెడిసిన్ సెంటర్‌లో వైద్యశిబిరం నిర్వహించారు. టెలిమెడిసిన్ వైద్యులు కె. శివరామకృష్ణ, ఎస్.జనపరావు శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మండవ హర్షవర్ధన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు గ్లోకేర్ టెలిమెడిసిన్ కేంద్రాన్ని ఈ నెల ఆరో తేదీ కొల్లూరు మండలం జువ్వలపాలెంలో ప్రారంభించామని చెప్పారు. నామమాత్రపు ఫీజుతో వైద్యసేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. రోగులు కంప్యూటర్ ముందుకూర్చుని నేరుగా వైద్యునితో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు వివరించవచ్చని చెప్పారు. విజయవాడలోని వైద్యులు నెలకొకసారి సెంటర్‌కు వచ్చి శిబిరం నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మైనేవల్లి అరుణ్‌కార్తీక్, మండవ సుబ్బారావు, కొంగర శ్రీనివాసరావు, వరికూటి నాగరాజు, సీలా ఏసుదయమ్మ పాల్గొన్నారు.